## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం



- అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపింది
- పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీక


తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 15 అక్టోబర్ 2024 | పేజీలు : 20


# గ్రామీణ రోడ్లకు మహర్దశ



- కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.1,377 కోట్లు మంజూరు
- తొలి దశలో రూ.400 కోట్లు విడుదల
- 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్న సర్కార్
- అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి రూ. 1,377 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్నారు. తొలి దశలో రూ.400 కోట్లు విడుదల చేయనున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రూ.1,300 కోట్ల నిధులు విడుదల - మిగతా2లో

# డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

- క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు
- ఇప్పుడు పనిచేస్తున్న చోటే పనిచేస్తామంటున్న నలుగురు అధికారులు
- తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్
- ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన
- తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్..




హైదరాబాద్

తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు - మిగతా3లో

## కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం

సంగారెడ్డిలో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అందోల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయరామరాజు, అల్లం నవాజ్ రెడ్డి వంటి ముఖ్య నాయకులను కోల్పోవడం నిజంగా ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమంటూ వారికి నివాళుర్పించారు. అలయ్ బలయ్ పండుగ మన తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిని నింపిందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని పూజించే పండుగలు మన ఆత్మగౌరవానికి ప్రతీకలన్నారు. అన్ని కులాల వారు కలిసి బతుకమ్మ పండగను పంచుకోవడం, గ్రామాలు అంతా జమ్మి పెట్టుకుని అలయ్ బలయ్ చేసుకోవడం నిజంగా మన సంప్రదాయమన్నారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి లో కలుషిత నీటితో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. మిషన్ భగీరథ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం సురక్షిత నీళ్లు అందించిందని.. కానీ, ఇప్పుడు ఆ పని కూడా సరిగా చేయడంలేదని ఆరోపించారు. రైతుబంధు లేదని.. బతుకమ్మ చీరెలు లేవని.. రుణమాఫీ కూడా జరుగలేదన్నారు. డిసెంబర్ 9, పంద్రాగస్టు కూడా ముగిసిందని.. ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. మంత్రులు డిసెంబర్ 9కి రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని.. కానీ, ఏడాది కాలం గడిచినా అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి

-మొదటిపేజీ తరువాయి

సోమవారం కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వేరుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

## రోజుకు 110 కోట్ల మద్యం

**హైదరాబాద్ :** తెలంగాణలో దసరా సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు కూడా భారీగా జరిగాయి. 8 రోజుల్లో 8.37 లక్షల మద్యం కేసులు, 14.53 లక్షల బీరు కేసులు విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా, బతుకమ్మ సంబరాలు ఎంతో ఘనంగా జరిగాయి. పండగంటే ప్రతి ఇంట్లో మటన్ ముక్క, మద్యం చుక్క ఉండాల్సిందే. దీంతో రాష్ట్రంలో గత 8 రోజుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 25 శాతం(5 రోజుల్లో) అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారులు అంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది. గతేడాది దసరాతో పోలిస్తే ఈ సారి ఐదు రోజుల్లో అమ్మకాలు 15 శాతం పెరిగినట్లు సమాచారం. రాష్ట్రంలో రోజుకు రూ.124 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల 10న రికార్డు స్థాయిలో రూ.139 కోట్ల విలువైన మద్యం డిపోల నుంచి వైన్ షాపులకు తరలించారు. ఒకే రోజు ఏకంగా 2.35 లక్షల బీర్లు వైన్ షాప్ లకు చేరాయి. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా రోజుకు లక్ష కేసుల వరకు రూ.100 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి.5 రోజుల మద్యం విక్రయాలు పరిశీలిస్తే రోజుకు 1.20 లక్షల కేసుల మద్యం, 2 లక్షల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. ఈనెల 1 నుంచి గణాంకాలను పరిశీలిస్తే 8 రోజుల్లో రూ.852.38 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తోంది.

## గ్రామీణ రోడ్లకు మహర్ధశ

-మొదటిపేజీ తరువాయి

కాకపోవడంతో ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ పదవీ కాలం ముగిసినప్పటికీ గౌరవ వేతనాలను కూడా పూర్తిగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మంథని నియోజకవర్గంలో మానేరుపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి 97.91కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# కొండా రాజీనామా లేనట్టే...

**వరంగల్ :** తెలంగాణ రాజకీయాల్లో కొండా సురేఖ ఓ చిన్న సునామినే సృష్టించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా రేగిన దుమారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసే ఆరోపణల క్రమంలో నాగార్జున కుటుంబాన్ని టార్గెట్ చేయడంతో అసలు వివాదం ప్రారంభమయింది. రాజకీయాలతో సంబంధం లేని సినీ కుటుంబాన్ని టార్గెట్ చేయడంపై ఇండస్ట్రీ ఘాటుగా స్పందించింది. అయితే తర్వాత కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించారు. కానీ వివాదం మాత్రం కొనసాగుతోంది. కొండా సురేఖపై నాగార్జున రెండు పరువు నష్టం పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై వాంగ్మూలాలు నమోదు చేస్తున్నారు. ఇప్పుడు ఆ అంశానికి ప్రాధాన్యత లేదని కోర్టుకు చేరిందని ఇక రాజకీయం ఏమీ లేదని కాంగ్రెస్ తేల్చేసోంది. సురేఖతో రాజీనామా చేయించాలని హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు సూచనలు చేసినట్లుగా ప్రచారం జరిగింది. ప్రియాంకా గాంధీ అక్కినేని అమలతో మాట్లాడారని కూడా చెప్పుకున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కొండా సురేఖను రాజీనామా చేయాలని అడిగినట్లుగా లేదని కనీసం మందలించినట్లుగా కానీ ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. పైగా కొండా సురేఖ ఒంటరి కాదని ఆమెను అదే పనిగా టార్గెట్ చేస్తే మేమంతా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగానే హెచ్చరికలతో కూడిన ప్రకటనలు చేశారు.



ఆ తర్వాత నాగార్జునపై కబ్జా కేసు కూడా నమోదు అయింది. ఈ పరిణామాలను బట్టి చూస్తే కొండా సురేఖకు కాంగ్రెస్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచిందని స్పష్టమవుతోదంని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా స్పందించలేదు. కానీ కేటీఆర్ పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఓ మీడియా సమావేశంలో పరోక్షంగా స్పందించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను కామెడీ చేశారు. పరువు నష్టం దాఖలు చేశారట.. పరువు నష్టం పిటిషన్ అని ఎద్దేవా చేసే ప్రయత్నం చేశారు. ఆ ప్రకారం చూస్తే కొండా సురేఖ విషయంలో రేవంత్ రెడ్డి ఏ మాత్రం అసంతృప్తికి గురి కావడం జరగలేదని ఆమెకు పూర్తి స్థాయిలో సపోర్టుగా ఉన్నారని అర్ధమవుతుంది. నిజానికి ఇలాంటి రాజకీయ వివాదాలు వచ్చినప్పుడు సొంత పార్టీ నేతలకు నైతికంగా మద్దతుగా నిలకవకపోతే పార్టీ నేతల్లో స్థైర్యం తగ్గిపోతుంది. తమపై విపక్షాలు ఏదైనా వివాదాలు సృష్టించినా ఇంతేనా అనుకుంటారు. అదే సమయంలో విపక్ష పార్టీలకు బలం వస్తుంది. అలాంటి వివాదాలను మరిన్ని తెరపైకి తెస్తారు. ఈ రాజకీయంపై రేవంత్ రెడ్డికి స్పష్టత ఉంది కాబట్టి బీఆర్ఎస్ ట్రాప్‌లో పడలేదని చెబుతున్నారు. నాగార్జున విషయంలో కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి సానుకూల అభిప్రాయం లేదు. బీఆర్ఎస్ నేతలతో నాగార్జునకు మంచి సంబంధాలు ఉన్నాయనేది బహిరంగరహస్యం. ఆయన ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఆర్థిక వనరుల పంపిణీలో ఒక టూల్ అని గట్టిగా నమ్ముతారు. అందుకే కొండా సురేఖ వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పెద్దగా స్పందించలేదు. సురేఖకు నైతిక మద్దతు అందించారు. కొండా సురేఖకు అండగా ఉండటంలో రేవంత్ పర్ ఫెక్ట్ స్ట్రాటజీని పాటించారని కాంగ్రెస్ వర్గాలు కూడా సంతృప్తిగా ఉన్నాయి.

# ఘనంగా దుర్గమాత నిమ్మజనం వేడుకలు

**-దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న :శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్,తారనగర్, ఆదర్శ్ నగర్,వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గామాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మియాపూర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఊరేగింపు లో హాజరయ్యారు. ఈ సందర్భంగా నృత్యాలు,మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్పొరేటర్ డీజే స్టెప్పులు వేసి యువతలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమజ్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు.ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సీసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కృష్ణ రెడ్డి,వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, ఆయా దుర్గా మాత కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**పటాన్ చెరు/అక్టోబర్14(ప్రజాజ్యోతి)**



గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన దూదేకుల దాస్తగిరి(41)గత వారం రోజుల నుంచి కనిపించడం లేదు.ఇతను ప్రైవేట్ పెంటర్‌గా పనిచేస్తు కుటుంభన్ని పోషిస్తున్నడు అతని కనిపించక పోవడం కుటుంభ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు,కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలు పెట్టినట్లు వారు తెలిపారు. ఈ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు గులాబీ కలర్ షర్ట్,నలుపు రంగు పాయింటు ధరించి నట్లు చామనఛాయ 5.5 అంగుళాల ఎత్తు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అందుబాటులోకి సిడబ్ల్యూసి ఎఫ్ సిఐ గోదాం

**-ప్రారంభించిన అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**మెదక్ ( ప్రజాజ్యోతి )**



జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు సి డబ్ల్యూ సి ఎఫ్ సి ఐ గోదాం అందుబాటులోకి తీసుకువచ్చామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలో సీడబ్ల్యూసి గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో



మిల్లర్లు ఎఫ్ సిఐ కు బియ్యం అందజేయడం ప్రతిసారి వారి నుండి సమస్యల ఉత్పన్నమవుతున్న సందర్భంలో ఈ సమస్య నుండి బయటపడేందుకు. జిల్లాలో సి డబ్ల్యూ సి గోదాం నిర్మించుకొని ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బియ్యం అందజేయుటకు, జిల్లాలో మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం రికవరీ కూడా చాలా సులభతారం కావడానికి ఈ గోదాం సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ ఎఫ్ సి ఐ అధికారులు, మరియు మిల్లర్లు పాల్గొన్నారు.

# తిరుపతి నుండి అయోధ్యకు లోక కళ్యాణం కోసం సైకిల్ యాత్ర

**-భోజనం ఖర్చులకు 501 రూపాయలు**

**-గాలిగాని మాణయ్య**



**నందిగామ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):**

లోక కళ్యాణం కోసం తిరుపతి నుండి అయోధ్యకు సైకిల్ యాత్ర. ప్రపంచంలో పాపపుణ్యాలు పెరిగిపోయాయి. మానవత్వం మర్చిపోయారు. మంచి అన గుర్తింపు లేకుండా పోయింది. ఇలాంటివన్నీ తొలగిపోవాలని లోక కళ్యాణం కోసం సైకిల్ యాత్ర చేస్తున్న తిరుమల తిరుపతికి చెందిన రంగనాథ్ గత మూడు నెలలు నుండి సైకిల్ పై అయోధ్య వెళ్తుండగా, కొత్తూరు మండల కేంద్రంలోని జహంగీర్ పీర్ దర్గా రోడ్డులో కొత్తూరు మండల కేంద్రానికి చెందిన గలిగాను మాణయ్య భోజనం ఖర్చులకు 501 రూపాయలు అందచేసారు. మాణయ్యకు రంగనాథ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

దసరా పండుగ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తాడ్దాన్ పల్లి చౌరస్తా దగ్గర ఎంఎస్ ఫక్షన్ హాల్ లో ఆలైబలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ , కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్, మండల కోఆప్షన్ నెంబర్ మజార్, విఠల్ గౌడ్ ,కిషోర్, కంకర భరత్ భూషణ్, చీలపల్లి రవిశంకర్, కలాలి రాజేశ్వర్ గౌడ్, గంగమొల్ల శంకరయ్య,దప్పు దేవయ్య , కలాలి ప్రతాప్ గౌడ్,కొటంగారి దుర్గయ్య, కంకర విఠల్ , కునదొడ్డి బాలరాజ్,కంకర చెన్నయ్య,మల్లేశం,పెంటయ్య,బాగయ్య,, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకర్ కు వినతి పత్రం



**నందిగామ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి)**

నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుగ్గ శ్రవణ్ ఆధ్వర్యంలో గ్రామంలో మహిళా పొదుపు సంఘం మహిళా భవనం ఏర్పాటు చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గ నరసింహ, బుగ్గ సాలయ్య, బుగ్గ శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో చెరువులో దూకి వ్యక్తి మృతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14**

మద్యం మత్తులో చెరువులో దూకి వ్యక్తి మృతి చెందిన సంఘటన పిలుట్ల గ్రామంలో చోటుచేసుకుంది,ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,,,శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన లెంకలా మల్లికార్జున్ (42) శనివారం నాడు మధ్యాహ్నం ఒంటిగంట వరకు బాగా మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో కల్లు కు డబ్బులు ఇవ్వమని అడగగ డబ్బులు ఇవ్వకపోవడంతో భార్యతో గొడవపడి ఇంటి నుండి బయటికి వెళ్లి మద్యం మత్తు లో ఆర్థిక ఇబ్బందులతో పిల్లుట్ల పెద్ద చెరువు లో దూకి చనిపోయాడని,భర్త కోసం వెతుకుతుండగా సోమవారం ఉదయం 09.00 గంటలకి చెరువు లో అతని శవం తెలుతు దొరికిందని భార్య లెంకలా మాధవి దరఖాస్తు ఇచ్చింది అని యస్ ఐ తెలిపారు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## మాజీ మంత్రి ని కలిసిన మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14**

మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుని సోమవారం నాడు కోకాపేటలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవేందర్ రెడ్డి,మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రగౌడ్.

## పరామర్శ



**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సడిమేల బాలయ్య విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ బూరుగుపల్లి గ్రామంలోని సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, బోదాసు యాదగిరి, సందీప్, పల్లపు రాజు, దున్నపోతుల స్వామి, పల్లపు వినోద్, యాద గౌడ్, బందేల కనకయ్య, ఈ కార్యక్రమంలో సిద్దిపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి సలీం, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, అజ్మత్, చోటా అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన




**-మరో దళితుడిపై దాడి**

**-రెండు నెలలు అయినా ఎస్సై చర్యలు తీసుకోవడం లేదు**

**-నాపై ఆ కారణంగా దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి వినతి**

**గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:**

జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన మహేష్ అనే దళితుడి పై కారణంగా దాడి చేసిన వ్యక్తులు,పొలం కబ్జాకు పాల్పడి నాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి అంటున్న బాధితుడు.కులంపేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. డీఎస్పీకి సమస్యపై ఫిర్యాదుచేసిన అనంతరం మాకు న్యాయం చేయాలని కోరిన బాధితులు,ఇటి విషయంపై కేటిదొడ్డి ఎస్ఐ కి,ఫిర్యాదు చేసిన రెండు నెలలు గడుస్తున్నా తమకు న్యాయం జరగటంలేదని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు సోమవారం రోజున గద్వాల డిఎస్పికి తమ సమస్యపై ఫిర్యాదు చేశారు.ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? అసలు దళితులమీద ఎందుకు అంత ద్వేశం? రెండు నెలలు అయినా దళితునికి న్యాయం కాలేదు అంటే అసలు ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకోటి ఉండదు.పోలీస్ డిపార్ట్మెంట్ ఎవరికి న్యాయం చేస్తారు అందరికీ సమానంగా న్యాయం చేయాలి కదా. మరి మాకు ఎందుకు చేయడం లేదు,ఇలాంటి దాడులు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్నాయి కానీ. తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ఇలాంటి దారుణాలు చోటు చేసుకుంటున్నాయంటే ఎంత దారుణంగా ప్రవర్తిస్తున్నారో మను వాదులు అర్థం కాని పరిస్థితి నెలకొంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే పాగుంట గ్రామానికి చెందిన మహేష్ అనే దళితుడు ఈర్లబండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 150 లో గతంలో కొంత భూమిని కొనుగోలు చేసిసాగు చేస్తున్నాడు. అయితే పాగుంట గ్రామానికి చెందిన కొందరు రమేష్,వీరేష్,లొడ్డిత, రగు అనే వ్యక్తులు 22.8.2024 రోజున అట్టి పొలంలో వ్యవసాయం చేస్తున్న సమయంలో పొలంలోకి ప్రవేశించి నువ్వు తక్కువ కులంవాడివి అని కులం పేరుతో దూషించడమే కాకుండా అకారణంగా నాపై మూకుమ్మడిగా దాడి చేశారు.ఈ విషయంపై కేటిదొడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసి 2 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తమకు ఎలాంటి న్యాయం జరగలేదని డిఎస్పీకి సమస్య వివరించి నాపై అకారణంగా దాడిచేసి కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.డిఎస్పి న్యాయం చేస్తే సరే లేదా ఎస్సీకి కంప్లీట్ చేస్తామని బాధితులు తెలపడం జరిగింది.ఎందుకంటే దళితులు స్వేచ్ఛగా బ్రతకకూడదా? దళితులు ఎదగకూడదా? దళితులు మీ పంట పొలాల పక్కన ఉండకూడదా? మరియు దళితులతో మీ పొలాల్లో ఎందుకు పని చేయించుకుంటారు పనిచేసినప్పుడు లేని అంటారనితనం మీ పొలాల పక్కన ఉంటే ఎందుకంత కసి. ఇటివారిపై చర్యలు తీసుకోవాలని లేదా ఇలాగే వదిలేస్తే ఇలాంటి దాడులుఅనేకమైనటువంటి గ్రామాల్లో చూడవలసి వస్తుందని బాధితుల యొక్క ఆవేదన చెందడం జరిగింది.




# కథల పోటీల్లో జక్కాపూర్ విద్యార్థిని ప్రతిభ

**చిన్నకోడూర్, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి):**

చిన్నకోడూర్(నారాయణరావుపేట): మండల పరిధి జక్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన తరగతి విద్యార్థిని కారంకంటి ప్రహర్షి రాసిన ' సాహసం ' కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైందని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షౌకత్ అలీ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కథల పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 232 కథలు రాగా అందులో 28 మంది విద్యార్థులు రాసిన కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు .మాచి రాజు బాల సాహిత్య పీఠం నిర్వాహకులు మాచిరాజు కామేశ్వరరావు తెలిపారన్నారు. విజేతలైన విద్యార్థులకు నవంబర్ 3న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు బాల సాహిత్యానికి చెందినపుస్తకాలు అందజేస్తారన్నారు. సందర్భంగా ప్రహర్షి ని ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు కర్ణనను ఉపాధ్యాయులు ,గ్రామస్థులు, బాల సాహిత్య రచయితలు అభినందించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**

**జగదేవపూర్, అక్టోబర్14(ప్రజాజ్యోతి)**

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. దళారుల వ్యవస్థ లేకుండా రైతులకు స్వయంగా న్యాయం చేయాలని ఉద్దేశంతోటే గ్రామీణ ప్రాంతాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు.



కార్యక్రమంలో ఏవో వసంతరావు, ఏపీఎం కిరణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, రాజు, నర్సింలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలనుప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





-దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సద్వినియోగం చేసుకోవాలి

-రైతును రాజును చేసిన కెసిఆర్

-రైతు హితమే ధ్యేయంగా పనిచేయాలి

-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి

రైతు రుణమాఫీ పూర్తి కాలేదు రైతు భరోసా జాడ లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటివరకు నెరవేర్చలేదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజును చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు రైతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుతో విలవిలలాడిన దుబ్బాక నియోజకవర్గంలో గోదావరి జలాలు పారించి సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుది.ఎక్కడో ఉన్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ద్వారా నీళ్లు నిలువ చేసుకోవడం జరిగిందన్నారు.రైతుకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా అందించి ఆదుకోవడం జరిగిందన్నారు.కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గం నేడు పంటలకు నిలయంగా మారిందన్నారు.ఉమ్మడి జిల్లాలోనే వరిధాన్యం ఉత్పత్తిలో దుబ్బాక నియోజకవర్గం ముందు వరుసలో నిలుస్తుంది.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇవ్వలేదని, ఆసరా పించిన రూ 4 వేలకు పెంచలేదన్నారు. వారు ఇచన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, సెర్పుడిఆర్డిఏ ఏపీడి మధుసూదన్, తహసిల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఏపీఎం కిషన్, ఏవో నరేష్,ఎంపీవో శ్రీనివాస్,ఆర్ఐ భాను ప్రకాష్, సిసిలు కిష్టయ్య,రాజేశ్వర్ రావు, పంచాయితీ కార్యదర్శి శివ కుమార్, ఏఈవో రజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, మాజీ జడ్పీటీసీ లింగాయిపల్లి యాదగిరి, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, రంగారెడ్డి, ఇప్ప దయాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, కర్నాల సత్యనారాయణ, జగపతి రెడ్డి, బాల్ నర్స్, మధు, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, దుర్గ ప్రసాద్, గ్రామ సంఘం అధ్యక్షురాలు రజిత, సభ్యులు లక్ష్మి, లావణ్య సిఎ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో 'ఎఫ్ డీ డీ ఐ ' నాలుగో స్నాతకోత్సవ వేడుకలు

-ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ హాజరు

అక్టోబర్ 14 ప్రజా జ్యోతి



హైదరాబాద్ లోని ఫుట్ వేర్ డిజైన్ అండ్ డెవలప్ మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్ డీ డీ ఐ) నాలుగో స్నాతకోత్సవ వేడుకలు ఈరోజు సంస్థ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణా గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖల ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, ఎఫ్ డీ డీ ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి, డాక్టర్ నరసింహుగారి తేజ్ లోహిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. తాజా ధోరణులకు ఆలవాలమైన పాదరక్షలు, ఫ్యాషన్, రీటైల్, తోలు ఉత్పత్తుల రంగంలో నిలదొక్కుకొనేందుకు సృజనాత్మకతను, పారిశ్రామిక స్ఫూర్తిని అలవర్చుకోవాలని వారికి పిలునిచ్చారు. "నేటి ప్రపంచంలో ఈ లక్షణాలు కేవలం ప్రయోజనాలను కలిగించేవి మాత్రమే కాదు, అత్యవసర నైపుణ్యాలు కూడా.." అని పేర్కొన్నారు. ఎఫ్ డీ డీ ఐ పట్టభద్రులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ జయేష్ రంజన్, తాము ఎంచుకున్న రంగంలో నాయకత్వ పాత్రను చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని, ఆయా రంగాల అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. "భవితకు మీరే సారథులు" అంటూ వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. కార్యక్రమంలో భాగంగా, పాదరక్షలు, ఫ్యాషన్, రీటైల్, తోలు ఉత్పత్తుల రంగాల ఎఫ్ డీ డీ ఐ డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి విద్యార్థులు108 మందికి పట్టాలను ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ, సృజన, పట్టుదల కనబరిచి, తమ విద్యార్థి జీవితాన్ని సఫలం చేసుకున్న వీరి అంకితభావం, వారి భవిష్య విజయాలకు పునాది కానుంది. అధ్యక్షోపన్యాసం చేసిన ఎఫ్ డీ డీ ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నరసింహుగారి తేజ్ లోహిత్ రెడ్డి, విద్యార్థులకు ముందుగా అభినందనలు తెలియజేశారు. వారు ముందుముందు చేపట్టబోయే కార్యక్రమాల్లో నాయకత్వం, సృజన, సామాజిక బాధ్యత అనే అంశాలు ఎంతో ప్రాముఖ్యత కలిగినవని దిశానిర్దేశం చేశారు. మార్పుకి వారే సారథులు కావాలనీ, స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు తమ నైపుణ్యాలను వినియోగిస్తూ, ఎంచుకున్న రంగాల్లో తమదైన ముద్ర వేయాలని పిలుపునిచ్చారు. కోర్సుల అధ్యయనం, ప్రాజెక్టు పనుల్లో ప్రతిభ, సృజనాత్మకత చూపిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలను ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభకు, వినూత్న ఆలోచలకు ప్రోత్సాహం అందించే ఎఫ్ డీ డీ ఐ నిబద్ధతకు విద్యార్థుల విజయాలు నిదర్శనంగా నిలిచాయి. పాదరక్షలు, ఫ్యాషన్, రీటైల్, తోలు ఉత్పత్తుల డిజైన్ల రంగంలో ఉన్నత స్థాయి విద్యను అందిస్తూ ఆయారంగాల్లో భవిష్యత్ లీడర్లను సన్నద్ధం చేస్తున్న సంస్థ ఎఫ్ డీ డీ ఐ. భవిష్య నేతలు, సృజనకారులు, మార్గదర్శకులను దేశానికి అందించాలనే సంస్థ లక్ష్యానికి నేటి స్నాతకోత్సవ వేడుకలు అద్దం పట్టాయి.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

అపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సిద్దిపేట శుభోదయం విద్యాలయం వేదికైంది.ఆ పాఠశాలలో 2000-2001 చదువుకున్న పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం కన్నుల పండుగగా జరిగింది.23 సంవత్సరాల క్రితం చదువులమ్మ ఒడిలో అక్షరాలు దిద్దిన విద్యార్థులు ఏకం కావడంతో ఉబ్బితబ్బియ్యారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. చదువుకున్న నాటి రోజులను నెమరు వేసుకొని ఈ సందర్భంగా చదువుల్లో ఉత్తమంగా రాణిస్తున్న పేద విద్యార్థులకు బాసటగా నిలవాలని ప్రతిన పూనారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి తన్మయత్వం పొందారు. ఉపాధ్యాయులు ఎజాస్ అహ్మద్ దేశపతి శ్రీనివాస్ శర్మ బాపురెడ్డి చరణ్ దుర్గయ్య విదుమౌళి పద్మయ్య విద్యార్థిని విద్యార్థులు శివ రంజిత్ పెద్దిఎల్లోహర్ చందు మధు ప్రసన్న వినయ్ అర్చన చందన స్వాతి కల్పన భాగ్యలక్ష్మి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టిన హైమావతి



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా సంక్షేమ అధికారిగా నియమితులైన జె.హైమావతి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ని పుష్పగుచ్ఛం అందించి సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తొర్రూరు సిడిపిఓగా దాదాపు 06 సంవత్సరాలుగా పనిచేసిన హైమావతిని పదోన్నతి కల్పించి మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన. జిల్లా సంక్షేమ అధికారి హైమావతి మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని. జిల్లా సంక్షేమ శాఖను అభివృద్ధి పథంలో నడిచే విధంగా ప్రణాళిక బద్దంగా సంబంధిత శాఖల. అధికారులు సమన్వయంతో పనిచేస్తామని ఆమె తెలిపారు.గతంలో జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసిన బ్రహ్మాజీ విధుల నుండి రిలీవై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెళ్లడం జరిగింది.పదోన్నతిపై మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హైమావతిని జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పాము కాటుకు బలైన మహిళ

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 14**



పాము కాటుకు వివాహిత మృతి చెందిన సంఘటన దంతాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది,ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,,,,శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన గేడి జ్యోతి (28) భర్త తిరుపతి,ఆదివారం నాడు సాయంత్రం 5 గంటలకి ఇంటి వద్ద ఉన్న బర్రెల కొట్టం లో బర్రెలకు గడ్డి వేయడానికి వెళ్లి,బర్రెలకు గడ్డి వేస్తుండగా ఆమె ఎడమ చేతి వేలుకు నాగుపాము కాటు వేసిందని,వెంటనే ఆమె భర్త తిరుపతి కామారెడ్డి లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ డ్యూటీ డాక్టర్ చూసి అప్పటికే చనిపోయిందని తెలిపినట్లు ఆమె భర్త గేడి తిరుపతి తెలిపారు అని ఎస్ఐ అన్నారు,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు,

# మాజీ జెడ్పిటిసి విజయరామరాజు మృతి పార్టీకి తీరని లోటూ మాజీ మంత్రి హరీష్ రావు



**నారాయణఖేడ్, అక్టోబర్ 14,( ప్రజా జ్యోతి) :**

శంకరంపేట్ మండల తాజా మాజీ జడ్పిటిసి, తెలంగాణ ఉద్యమకారుడు విజయరామరాజు మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం మల్కాపూర్ వారి నివాసంలో భౌతికయానికి నివాళులు అర్పించారు . కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పి మీకు అన్ని విధాలుగా టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు . విజయరామరాజు ఉద్యమ సమయం నుంచి టిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంటే ఉన్నారని ఆయన పార్టీకి ఎనలేని సేవలు అందించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారు మన నుంచి దూరమయ్యారంటేనే చాలా బాధగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి , శేరి సుభాష్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మాజి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు .

# తెలంగాణ ఉద్యమ నేతకు ఘన నివాళి





**-జడ్పిటిసి విజయరామరాజు మృతికి సంతాపం.. మాజీ మంత్రి హరీష్ రావు.....**

**-పెద్ద శంకరంపేట లో విషాద ఛాయలు.....**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

పెద్ద శంకరంపేట తాజా మాజీ జెడ్పిటిసి బూత్కూరి విజయరామరాజు అనారోగ్యంతో ఆదివారం నాడు హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొని మంచి నేతగా గుర్తింపు పొందారు. ఒక మారు తన స్వగ్రామమైన మల్కాపూర్ సర్పంచుగా పనిచేసిన ఆయన 2019 సాధారణ ఎన్నికల్లో పెద్ద శంకరంపేట జెడ్పిటిసి గా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించారు.. ఆయన మరణంతో మండలంలో విషాద ఛాయలు అలుపుకున్నాయి. ఆయన అంత్యక్రియలను స్వగ్రామైన మల్కాపూర్ లో సోమవారంనాడు ఘనంగా నిర్వహించారు.. ఆయన అంత్యక్రియల్లో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు ప్రముఖ నాయకులు మండల నాయకులు అధికారులు ప్రజలు పాల్గొని తమ సానుభూతిని వ్యక్తం చేశారు.. విజయరామరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం.. మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.. మాజీ జెడ్పిటిసి విజయరామరాజు అంత్యక్రియల్లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు .. జెడ్పిటిసి స్వగ్రామమైన మండల పరిధిలోని మల్కాపూర్ లో మాజీ జెడ్పిటిసి విజయరామరాజు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.. అంత్యక్రియల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ



జెడ్పిటిసి విజయరామరాజు పాడెను మోసారు.. ఎమ్మెల్సీలు షేర్ సుభాష్ రెడ్డి.. యాదవ రెడ్డి.. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు.. మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి. పద్మ దేవేందర్ రెడ్డి.. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ . శివకుమార్. డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మురళి పంతులు.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు.. నారా గౌడ్.. ఆర్యన్ సంతోష్ కుమార్... సంగమేశ్వర్ మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్. ఆయా గ్రామాల మాజీసర్పంచ్ లు.. ఎంపీటీసీలు.. అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

# దసరా సెలవులు ముగియడంతో దూర ప్రాంతానికి వెళ్లేవారికి ఆర్టీసీ బస్సు కోసం ఇబ్బందులు

**-గంటల తరబడి వేచి చూస్తున్న బస్సుల కోసం పడిగాపులు**

**-దసరా సందర్భంగా అధిక చార్జీలు పెంచిన ఆర్టీసీ అధికారులు**

**జహీరాబాద్ అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గ కేంద్రం మన జహీరాబాద్ 65 నంబర్ జాతీయ రహదారి పై ఆర్టీసీ డిపో ఎంతో పేరుగాంచిన జహీరాబాద్ డిపో విజయ దశమి పండగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు జహీరాబాద్ కు చేరుకొని ఇతర ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. సోమవారం నాడు దసరా సెలవులు ముగియడంతో సందర్భముగా ఇక్కడి నుండి హైదరాబాద్ తగు ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోల్సి వస్తుంది. దసరా పండుగ వేడుకల్లో తమ సొంత ఊర్లకు వచ్చి ప్రజలు పండుగ ముగియడంతో బతుకు తెరువు కోసం వెళ్లిన హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం వెళ్లేందుకు భారీగా ఇక్కట్లు పడవలసి వస్తుంది. పిల్లాపాపలతో చంటి పిల్లలు తనకు కావలసిన లగేజ్ తో వెళ్లవలసి వస్తుంది. కానీ బస్టాండ్ లో గంటల తరబడి ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది. వచ్చే పోయే ప్రయాణికులకు ఎంతగానో ఇబ్బందిగా మారుతుందని అక్కడున్న ప్రయాణికులు మండిపడుతున్నారు. ఏ ఒక్క బస్సు సమయానికి రావడం లేదని గంటల తరబడి బడేగంపులు కాయల్సి వస్తుందని అక్కడున్న ప్రయాణికులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు అని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టనున్న ఉచిత బస్సు సౌకర్యం కానీ ప్రయాణికులకు దసరా స్పెషల్ అని ఈ సందర్భంగా అదనపు చార్జీలు పెంచారని రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రయాణికులు ధ్వజమెత్తారు. ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి వచ్చే పోయే ప్రయాణికులకు దృష్టిలో పెట్టుకుని ఇబ్బంది కలగకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# రాడార్ కేంద్రం శంకుస్థాపనను నిరసన..



- మా అందరి సావులకు టెంకాయ కొట్టనికే వస్తున్నవా...
- అన్ని రోగాల్ని దెచ్చే గా రాడారు సెంటర్ కు టెంకాయ కొట్టనికే వస్తున్నవంట..
- యా మొకం పెట్టుకోని వస్తున్నవ్...
- పరిగి రాజన్న ఆవేదన కవిత్వ రూపం....

పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):

రాడార్ కేంద్రం శంకుస్థాపనను నిరసిస్తూ పరిగి రాజన్న ఆవేదన కవిత్వ రూపం.... దేగాయించి మండే కుంపటి దెచ్చి నెత్తి మీద పెట్టినట్టు...కొర్మి దయ్యాన్ని తీసుకొచ్చి ఇంట్ల కూకోబెట్టినట్లు...అన్ని రోగాల్ని దెచ్చే గా రాడారు సెంటర్ కు టెంకాయ కొట్టనికే వస్తున్నవంట..యా మొకం పెట్టుకోని వస్తున్నవ్.అదేమన్న మా పిల్లలకు అన్నం పెడ్తదా... మా అందరి ఆకలి తీరుస్తదా...దామగుండం పుణ్యమాని ఆనకాలం తప్ప నిల్లేరుగని మాకు....నీళ్ళు ఇస్తదా.. బతుకు దెరువు బాగుజేస్తదా.....ఇన్నొద్దులు గీ అడివినే నమ్ముకున్నోళ్ళం....కాయకో.. కసరుకో.. పండుకో.. పసరుకో.. దీనిపైనే ఆధారపడ్డోల్లం...ఆడకాడక సినుకులు పడ్డ.... ఊటలూరితే పంటలేసుకున్నోళ్ళం...పండుగైనా... పబ్బమైన... సావైన.. రెవైనా...మా దామగుండమే మమ్ముల ఆదుకున్నది...అమ్మలా పొత్తిలిబట్టల్ల సుట్టుకున్నది..పెద్ద పెద్ద మానులు మా తాత ముత్తాతలు....రంగురంగుల పూలు మా అవ్వల గుర్తులు...భూమిని అలుముకున్న గా మర్రి ఊడలు మా నాయిన గాకపోతే ఇంకెవ్వరు...మా అమ్మ పేగు.. మా బొడ్డుతాడు అగో అడ్డసరం తీగెల్ని సూడు బాగా..మా అన్నతమ్ముండ్లు.. అక్కచెల్లెళ్లు మోదుగుపూలు.మా అందరి మాయిముంతలే గదా దామగుండం చెట్టుపుట్టలు. ఇగ గివన్ని పోతయంటే మేము పోయినట్లే గదా. మా అందరి సావులకు టెంకాయ కొట్టనికే వస్తున్నవా. గా సుట్టుపక్కల రాష్ట్రాలోల్లు వద్దంటే కూడా పట్టువట్టి తెస్తున్నవంట. నీకు ఇదేం పోయేకాలం. మా దామగుండంలా ఏ దినమన్న సెట్టుపెడితివా పుట్టకు మొక్కితివా.పోనీ యా రోజన్న కాలు పెడ్తివా... ఇది ఎట్లుంటదో సూస్తివా. ఏం తెల్వనోనివి ఇది నీదెట్లైతది. గా సెంటర్ పెట్టనీకే నీకు ఇక్మత్ ఎట్లైతది. మా పానమే పోతుంటే మాకు పోగొట్టుకోనికే ఇంకేం మిగుల్తది...ద్యోగం రాక పిల్లలు సస్తున్నరు.. అప్పులు కట్టలేక ఎవుసకాల్లు సస్తున్నరు.... ఇగ సెంటరొస్తే రోగాల్తో సస్తం. ఉత్తగ సచ్చుదేందుకు సెంటర్ మీద తిర్గబడ్డన్న సస్తం. ప్రకృతిని సెరబడితే విక్రుతైతది. భూతల్లిని మొగులుని కలిపే మెరుపు మెరుస్తది నీ రాడార్ నెత్తిమీద పిడుగు పడ్తది. నీ రాడార్ నెత్తి మీద పిడుగు పడ్తది. అల్లనీల్లను అడ్డం పెట్టుకొని. గాలిమోటార్లొచ్చి టెంకాయ కొట్టిపోతవేమో. పో... పో. దానికదే పెరిగిన అడివి దాన్నదే కాపాడుకోదా..



# నేడు దామగుండం అడవిలో రాడార్ స్టేషన్ శంకుస్థాపన






- హాజరుకానున్న రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):

వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో వివిఎల్ఎఫ్ ( వెరీ లో ఫ్రీక్వెన్సీ ) నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేంద్ర నావికాదళ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు. వికారాబాద్ సమీపంలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మంగళవారం నేవి రాడర్ కేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబాద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఒక గొప్ప సంఘసంస్కర్త

-ఎంపీ సురేష్ షెట్కర్,

-ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు ఆర్థికవేత్త సంఘసంస్కర్త, ఒక గొప్ప మానవతావాది అని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు.కల్హేర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామం లో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ ,మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్ప నాయకుడు వారు మన దేశానికి చేసిన సేవ ఎప్పుడు మర్చిపోలేము అని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత మనం ఎలా పరిపాలించుకోవాలని రాజ్యాంగాన్ని రాసిన గొప్ప రచయిత అని వారు కొనియాడారు. మనం ప్రతి ఒక్కరం వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అతి మేల మాణిక్, మల్లేష్ మాజీ ఎంపీపీ, హనుమండ్లు ,శ్యామ్, శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ నాయకులు, జైపాల్, రేంజర్ల రాజేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, మరియు గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి పశువులకు గాలి కుంటు టీకాలు

కొడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 14

కొడిపల్లి మండలంలో తేదీ 15 మంగళవారం నుండి 14.11.2024 వరకు మండలం లోని అన్ని గ్రామాల్లో గేదెలు,ఆవులు,దూడలకు గాలి కుంటు వ్యాధినిరోధక టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కొడిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ రాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషకులు తమపశువులకు ఉచిత గాలి కుంటు టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని గ్రామంలోకి వచ్చిన తమ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేవీ రాడార్ స్టేషన్ ను వేరే ప్రాంతానికి తరలించండి

**-దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ**



**పరిగి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ను కలిసి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ను వేరే ప్రాంతానికి తరలించాలని దామగుండం అడవి పరిరక్షణ జేఏసీ చైర్మన్ దేవినోని గూడెం వెంకటన్న, కోఆర్డినేటర్స్ లక్కం సత్తన్న, రామన్న మాదిగ, సునంద బుగ్గన యాదవ్, ఎరన్ పల్లి శ్రీనివాస్,బుచన్న, కృష్ణ తదితరులు కలిసి కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం కలెక్టర్ తో మాట్లాడుతూ మీరు ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన చేయడం ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నారు కాబట్టి ఇది సరైన పద్ధతి కాదని, గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాల తోపాటు కోర్టు ద్వారా నేవీ ప్రాజెక్టును ఈ ప్రాంతం నుండి తరలించే వరకు పోరాటం కొనసాగుతుందని జేఏసీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

# ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం



**కల్హేర్ 14 అక్టోబర్ ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో కల్హేర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి కడాల హన్మంతు అభ్యర్థి స్కూల్ అసిస్టెంట్ సోషల్లో ఉద్యోగం సాధించారు. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన కడల హనుమంతు కి గ్రామానికి చెందిన అక్షర యువజన సంఘం నాయకులు శాలువా కప్పి సత్కరించారు యువజన సంఘం అధ్యక్షుడు లింగం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువకులు నిరాశ చెందకుండా కష్టపడి మంచి ఫలితాలు సాధించి గ్రామము మరియు మండలం పేరు ప్రతిష్టలో ఉన్నత శిఖరాలపై తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజు సురేష్ సాగర్ పాల్గొన్నారు

# పద్మశ్రీ కిన్నెర మొగులయ్య ప్లాటు పరిరక్షణకు బాధ్యత తీసుకుంటా

**-రాచకొండ సిపి సుధీర్ బాబు భరోసా**

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)**



ఒక కళాకారుడి కళను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ తో గౌరవించిందని,ఆ కళాకారుడి ప్రతిభకు నిదర్శనంగా హయత్ నగర్ లో 600 గజాల భూమిని తెలంగాణ ప్రభుత్వం అందించిందని,ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించే బాధ్యతను తాను తీసుకుంటానని రాచకొండ సి పి సుధీర్ బాబు పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకు భరోసా కల్పించడం జరిగిందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పల్సా.నాగరాజు గౌడ్ తెలిపారు.తన కిన్నెర వాయిద్యం తో పవన్ కళ్యాణ్ సినిమా లో నటించి తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు సంపాదించారు కిన్నెర మొగులయ్య.తన ప్రతిభను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ తో గౌరవించగా, తెలంగాణ ప్రభుత్వం హయత్ నగర్ లోని భాగ్ హయత్ నగర్ సర్వేనెంబర్ 159 లో 600 గజాల భూమిని కేటాయించిందన్నారు.ఈ భూమిలో మొగులయ్య తన ప్లాటు సరిహద్దుల వరకు ఫ్రీ కాస్ట్ గోడను నిర్మించు కొన్నాడు.ఈనెల 11న వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని దుండగులు గోడను కూల్చివేయడం గమనించాడు. ఈ విషయంపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న రాచకొండ సిపి సుధీర్ బాబు కిన్నెర మొగులయ్యను తన క్యాంపు కార్యాలయంలో కలుసుకొని శాలువా తో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహుమతిగా అందించారు. మొగులయ్యకు ప్రభుత్వం కేటాయించిన ప్లాటుకు సంరక్షించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.ఈ సందర్భంగా కళాకారుడు కిన్నెర మొగులయ్య ఆలపించిన గానం రాచకొండ సిపి సుధీర్ బాబుతో సహా అందరిని విశేషంగా ఆకట్టుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్,హయత్ నగర్ సిఐ పి.నాగరాజు,లింగారెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి**
**- సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**
**- సిపిఎం పార్టీ మాల్ గ్రామ శాఖ మహా సభ**
**- మాల్ శాఖ నూతన కార్యదర్శిగా బట్టు సత్యనారాయణ**



**యాచారం, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):**

బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మతం పేరుతో రాజకీయం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ మాల్ గ్రామ శాఖ మహా సభలో మధుసూదన్ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు. మొదట సిపిఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆవిష్కరించారు. మాల్ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కానమోని యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక అణగారిన వర్గాలపై దాడులు హెచ్చు మీరుతున్నాయని అన్నారు. ధరణితో అనేక భూ సమస్యలు అపరిష్కృతంగా మిగిలి ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగులు కోకొల్లలుగా ఉన్నారని ఇందుకు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పడంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మాల్ లో అనేకమంది నిరుపేదలు ఇళ్లు, ఇళ్ళ స్థలాలు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, కోసం ఎదురు చూస్తున్నారని వాటన్నిటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా బట్టు సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, గిరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాటకు శుభాకాంక్షలు తెలియజేసిన

**-గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**పటాన్ చెరు/అక్టోబర్14(ప్రజాజ్యోతి)**

దసరా పండుగను పురస్కరించుకొని పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, వారి కార్యకర్తలతో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం మెమొంటోను అందజేసి శాలువతో సత్కరించారు,వీరి వెంట మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు,రవీందర్ రెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శబరిమలలో 80 వేల మందికి మాత్రమే దర్శనం, స్పాట్ బుకింగ్ రద్దు ఆలోచనను సైతం వెనక్కి తీసుకోవాలి

**-బేతి తిరుమల రావు, యాప తిరుమల్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**





శబరిమలలో ఈ మకర విలుక్కు నుండి కేవలం 80 వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శబరిమల మణికంఠ స్వామి గ్రూప్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో కలియుగ దైవమైన అయ్యప్ప స్వామిని పదునెట్టాంబడినీ అధిరోహించి దర్శించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది భక్తులు అయ్యప్ప మాల ధరిస్తున్నారు. వారంతా మకర విలుక్కు నుండి మొదలుకొని జ్యోతి దర్శనం కొరకు స్వామి దర్శనం కొరకు పరితపిస్తూ కఠినమైన దీక్ష చేస్తూ దర్శనం కోసం శబరిమల వెళ్తుంటే, అక్కడి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల రావు శబరిమల మణికంఠ స్వామి గ్రూప్ ఫౌండర్ యాప తిరుమల్ అన్నారు. ప్రభుత్వం మాత్రం భక్తుల మనోభావాలను పక్కన పెట్టి, రోజుకి కేవలం 80 వేల మందికి మాత్రమే దర్శనం వర్చువల్ క్యూ ద్వారా కల్పించడం సరైనది కాదన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని, వారికి శబరిమల చేరుకుని అయ్యప్పను దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా అక్కడి ప్రభుత్వం, ట్రావెంకోర్ దేవస్వం బోర్డు చర్యలు చేపట్టాలని, 80 వేల మందికి మాత్రమే దర్శనం అనే యోచనను విరమించుకుని, దర్శనం కొరకు ఇంతకు ముందు వలె స్పాట్ బుకింగ్ సైతం అమలు చేసి, భక్తులకు అయ్యప్పను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, జగద్గిరిగుట్ట సీఐ ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి






**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర పిఏసి చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీని పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యములో పెద్ద ఎత్తున బయలుదేరి ఎమ్మెల్యే నివాసంలో కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా జగద్గిరిగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింలు ను కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులను శాలువాలతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, మాయ రాజయ్య, గడ్డం రాజశేఖర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, తదికల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, దాకూరి అక్కిరెడ్డి, మురళీ కృష్ణ, కార్ల తిరుపతి రెడ్డి, వీరన్న, సత్యనారాయణ రెడ్డి, సునీల్, మహేందర్ రెడ్డి, భూ లక్ష్మి, బాలశౌరి, సంపత్ రెడ్డి, స్వామి, కృష్ణారెడ్డి, రాజు, ఇతర కాలనీ సీనియర్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్...**

**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**





హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, వేణు మాధవ్ నార్నె శ్రీనివాస రావు నీ మర్యాదపకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# "సెక్యూరిటీ కార్మికునికి రావలసిన వేత్తనం ఇప్పించిన"

**-బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**

"స్నైపర్స్ సెక్యూరిటీ కాంటాక్ట్" ఆర్టీసీ ఎక్స్ రోడ్, పరిధిలోని సెక్యూరిటీ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా సెక్యూరిటీ కార్మికుడు కృష్ణారావు కొన్ని అనివార్య కారణాలవల్ల విధులకు వెళ్లలేదు. సెక్యూరిటీ కృష్ణారావు కు రావలసిన "ఒక నెల పదిహేను రోజుల" వేతనం ఇవ్వాల్సి ఉండగా సెక్యూరిటీ కాంటాక్ట్, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ కృష్ణరావుని బెదిరించి పంపించేవాడు. ఆ సెక్యూరిటీ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి ఒక్క నెల పదిహేను రోజుల, వేతనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కృష్ణరావుక రావాల్సిన వేతనాన్ని ఇప్పించారు. కృష్ణారావు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ అరికపుడి గాంధీ నీ కలిసిన శేరిలింగంపల్లి అవోపా సభ్యులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**

దసరా పండగ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ని, సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆర్య వైశ్య ప్రముఖులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్ట రవి కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు, జోన్ సెక్రటరీ రఘు వంశి, మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రసాద్, కూకట్ పల్లి అధ్యక్షులు సురేష్ కుమార్, సతీష్, నవీన్, వెంకటేష్ తదితరులు.

# ఈ నెల 15న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

**-డిపో మేనేజర్ ఏ. యాదయ్య**

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 14 అక్టోబర్:



అశ్వియుజ పౌర్ణమిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి ఈనెల 15 న (మంగళవారం) అరుణాచలానికి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఏ.యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక బస్సు మంగళవారం రాత్రి 9 గంటలకు నాగర్ కర్నూల్ నుండి బయలుదేరి కాణిపాకం మహాగణపతి దేవాలయం,గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం అరుణాచలం చేరు కుంటుందని పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదర్శన అనంతరం నాగర్ కర్నూల్ కు ఈనెల 17న సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరుతుందని డిఎం తెలిపారు.బస్సు టికెట్ ధర పెద్దలకు రానుపోను 3600,పిల్లలకు 2400 నిర్ణయించినట్లు డిఎం తెలిపారు.మరిన్ని వివరాలకు 9490411590-7382827638 లో ఆర్టీసీ సిబ్బంది సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరమ్మ కమిటీలు ఫైనల్ కాలేదు

అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 14:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. సోమవారం సాయంత్రం కమిటీల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలంలోని 14 గ్రామపంచాయతీలలో, అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలు ఫైనల్ కాలేదని తెలుస్తోంది. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరుగుతుంది. కమిటీల నియామకానికి పేర్లను పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయం ఇంచార్జ్ ఎంపీడీవో పద్మావతిని అడుగగా... ఇందిరమ్మ కమిటీలు 14 గ్రామపంచాయతీలో వేయడం జరిగిందని, పూర్తి జాబితా పంచాయతీ కార్యదర్శుల ద్వారా రావాల్సి ఉందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సరస్వతిని అడుగగా... ఇందిరమ్మ కమిటీలు ఇంకా ఫైనల్ కాలేదని కలెక్టర్ ప్రొసీడింగ్ రాగానే జాబితాను అందజేస్తామన్నారు.

# చికెన్ వేస్ట్ వాహనాన్ని పట్టివేత

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:



ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం. అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం ఎన్ హెచ్ 44 హైవే తిమ్మాపురం స్టేట్ దగ్గర ఇటిక్యాల పి.ఎస్ వారు ఎన్ హెచ్ 44 హైవే మీద దాదాపు రాత్రి 2: గంటల సమయంలో వాహనాల గస్తీ నిర్వహిస్తుండగా హైవే మీద నుండి తిమ్మాపూర్లోకి చికెన్ వేస్ట్ బులోరా వాహనం రావడం గమనించి దాంట్లో చికెన్ వేస్ట్ ఉండడంతో ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అనంతరం వాహనం ఓనర్ తిమ్మాపురం తంబలి రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# రాజ్యాంగ కర్త డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం చూపిన మార్గంలో నడవాలి.**

**-ఎంపీ సురేష్ షెట్కర్**

కల్హేర్ 14 అక్టోబర్ ప్రజాజ్యోతి



భారత్ దేశానికి రాజ్యాంగ మార్గంచూపించిన మహనీయుడు డాక్టర్ భీమ్రావ్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ మాట్లాడుతూ అంటరానితనం నేరం. అందరూ సమానమే అందరికీ సమాన హక్కులు ఉంటాయని హరిజన గిరిజన బహుజన బలహీన వర్గాలకు ఒక యుగపురుషునిలా దిశా దశ రాజ్యాంగ మార్గం చూపిన మహనీయుడని తెలిపారు. నియోజకవర్గ డాక్టర్ పి సంజీవరెడ్డి సోమవారం కల్హేర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు ఉన్నాయని అందరికీ ఏకతాటిపై తెచ్చే రాజ్యాంగాన్ని రచించిన మహనుభావుడు విద్యలో సమాజంలో అందరికీ సమాన చెప్పిన మహనీయుడని అలాంటి హక్కులనువినియోగించుకోవడమే కాదు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని చేయాలన్నారు. యువజన సంఘం నాయకులు దాస్. అరవింద్. స్వామి దాస్. ఏసుదాస్. లక్ష్మణ్. నరసింహులు. అశోక్. చింటూ . యువకుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని దిగ్విజయముగా నిర్వహించారు.

# పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత





**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 14:

నాగర్ కర్నూల్ పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 22,23వ వార్డులలో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పరిపాలన అనుమతులు లేకుండానే కొన్ని రోడ్లను వేయడం జరిగిందని కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపివేయడం జరిగిందని అన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని నిధులు మంజూరు తోనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.పట్టణంలో ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తీగల సురేష్,సునీంద్ర, శ్రీనివాసులు,నిజాముద్దీన్,బుచ్చయ్య యాదవ్, పద్మమ్మ,సుల్తాన్,శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీచర్ ఉద్యోగం సాధించిన వారికి సత్కారం

అడ్డాకుల, అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో అడ్డాకుల మండలం కేంద్రం అసెంబ్లీ కాలనీకి చెందిన వాకిటి ఆంజనేయులు, (స్కూల్ అసిస్టెంట్ ) మహేష్ (ఎస్జిటి) లుగా టీచర్ ఉద్యోగం సాధించారు. వారిని అసెంబ్లీ కాలనీకి చెందిన యువకులు సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దిశ రిపోర్టర్ భాస్కరా చారి, చాకలి శ్రీనివాసులు, పురేందర్ రెడ్డి, టంకరి శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, రమేష్, ఎం. వెంకటేష్, డి. శ్రీనివాసులు, మహేష్ యాదవ్, మహేందర్, ఈర్ల రాములు, కె. వెంకటేష్, కె. శ్రీకాంత్, వాకిటి పరశురాం, వాకిటి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి భీమా యోజన అమలుపై బ్యాంకర్లు నిర్లక్ష్యం

**-నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పాలసీల పై ప్రజలకు అవగాహన కల్పించి భీమా చేయించండి**

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను అధికారులు,బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి**

**-వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా.మల్లు రవి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ):**

పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టి అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా. మల్లు రవి అధ్యక్షత వహించారు.ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధన పై సమీక్ష నిర్వహించారు.ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు.అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చేరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు.ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు.ముద్ర రుణాలు,టర్మ్ లోన్,ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు.వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు.రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు.ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు,మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు.వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గైర్హాజరు పై కలెక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు.సమాజంలో కుల మత భేదభావాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు,వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని,ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు.అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు.అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు.విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు.బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య,గంధం ఆంజనేయులు,చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి,డి.ఆర్డీవో పి.డి. ఉమాదేవి, జిల్లా అధికారులు,లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే ,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.




# పాము కాటుకి పాడి గేదె మృతి

**కోహెడ అక్టోబర్. 14 (ప్రజా జ్యోతి)**



పాము కాటుతో.. పాడి గేదె మృతి చెందిన ఘటన కోహెడ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామానికి చెందిన రైతు కొమ్మడమైన రమేష్ కథనం మేరకు, రోజూలాగే.. తన పాడి గేదెను వ్యవసాయ పొలం వద్ద మేత కోసమై, కట్టేసి వెళ్ళాడు. తిరిగి వచ్చేసరికి, గేదె పడిపోయి ఉండడంతో.. సంబంధిత పశువుల వైద్యాధికారి సంప్రదించగా.. గేదె పై పాము కాటును గుర్తించారు. ఆకస్మాత్తుగా పాడి గేదె మృతి చెందడంతో.. 70 వేల రూపాయల నష్టం జరిగిందని బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరవుతున్నారు, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరీ లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు అన్నారు. వెలికట్ట గ్రామానికి చెందిన ఎర్రబోయిన నర్సింలు, కిమ్మసారం జ్యోతిలకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెరుగు తిరుపతి, సిద్దులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల మల్లయ్య మరణం చాలా బాధాకరం

**-మాజీ ఎంపిటిసి కంకణాల నరసింహులు**



**తొగుట అక్టోబర్ 14( ప్రజా జ్యోతి:)**

వెంకటరావుపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అర్జున్ తండ్రి 80 మరణం బాధాకరమని మాజీ ఎంపిటిసి కంకణాలు నర్సింహులు వ్యక్తం చేశారు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మల్లయ్య మరణించగా ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు తన వంతు 3000 ఆర్థిక సాయం చేశారు ఇందులో భాగంగా బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు కత్తుల రమేష్ కళ్ళెపు భాస్కర్ బిజనబోయిన ప్రశాంత్ పులి గారి ఎల్లం టంకరి రాములు పంది నర్సింలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎరోళ్ళ మల్లయ్య మరణం చాలా బాధాకరం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంది రాజు**



తొగుట అక్టోబర్14 (ప్రజా జ్యోతి)

వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎరోళ్ళ మల్లయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ వేకువజామున మరణించిన విషయం తెలుసుకొని పంది రాజు ,మాజీ సర్పంచ్ పాత్కూల లిలదేవి వెంకటేశం తో కలిసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వాళ్ళ కుటంబ సభ్యులను ఓదార్చి 3000రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాళ్ళ కుటుంబానికి ఎళ్ల వేళలా తోడు ఉంటాం అని హామీ ఇచ్చారు పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ సీనియర్ నాయకులు వడ్డే కిష్టయ్య,జంగపల్లి ఆంజనేయులు, ఒలపు నారాయణ, బెజ్జనబోయిన రాములు, వడ్డే రాము గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్, NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్ మరియు భాను, ప్రశాంత్,సాజిద్ తదితరాలు పాల్గొన్నారు.

# మల్లయ్య మరణం బాధాకరం

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**



తొగుట అక్టోబర్14 (ప్రజా జ్యోతి ) :

మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు ఎర్రోళ్ల అర్జున్ తండ్రి మల్లయ్య (80) మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం ఉదయం మల్లయ్య మరణించగా ఆయన మృతదేహానికి నివాళి అర్పించారు. అర్జున్ ను ఓదార్చి తన వంతుగా రూ. 3000 ఆర్థిక సహాయం అందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరుకున్నారు.పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, పాత్కుల స్వామి, ఎర్రోళ్ల చంద్రం, కల్లెపు నరేష్, పులిగారి నర్సింలు రాంబాబు, స్వామి, శ్రీనివాస్, కనకరాజు తదితరులు ఉన్నారు.

# తొగుట లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన

**- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

తొగుట అక్టోబర్14 (ప్రజా జ్యోతి):



రైతు ను రాజు గా చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.. తొగుట వ్యవసాయ మార్కెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరువు తో విలవిలలాడిన దుబ్బాక నియోజకవర్గం లో గోదావరి జలాలు పారించి సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ఎక్కడో ఉన్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ద్వారా నీళ్లు నిలువ చేసుకోవడం జరిగిందన్నారు.. రైతుకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా అందించి ఆదుకోవడం జరిగిందన్నారు..కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గం నేడు పంట పంటలకు నిలయంగా మారిందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే వరిధాన్యం ఉత్పత్తి లో దుబ్బాక నియోజకవర్గం ముందు వరుసలో నిలుస్తుందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముత్తన్న ను మచ్చ తేవొద్దు చివరి శ్వాస వరకు కెసిఆర్ బాటలో సాగిన మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి కి అయన అనుయాయులు మచ్చ తీసుకురావొద్దు అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గా అభివృద్ధి కార్యక్రమం లలో పాల్గొనడానికి వొస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటామని పలు మార్లు మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. అధికారం లో ఉన్నది మీరు.. మీరు ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజలు అడ్డుకోవాలని మేము పిలుపునిస్తే మీ పరిస్థితి ఏమవుతుందని ఆయన హెచ్చరించారు..రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇవ్వలేదని, ఆసరా పించిన రూ 4వేలకు పెంచలేదని మమ్మల్ని అడ్డుకుంటారా అని ఆయన ఏద్దేవా చేశారు. రైతుల కోసం ముత్యంరెడ్డి పనిచేశారని, మీకు చేతనైతే మల్లన్న సాగర్ ద్వారా పంట పొలాలకు సాగునీరు అందేలా కాలువల నిర్మాణం కు నిధులు తీసుకు రావాలన్నారు.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా ముత్యంరెడ్డి పేరు ఖరాబు చేయవద్దన్నారు. రాజకీయాలకు అతీతంగా ముత్యంరెడ్డి కి అండగా కెసిఆర్ నిలవడం జరిగిందన్నారు. అభివృద్ధి ని కోరుకునే ముత్యంరెడ్డి బాటలో ముందుకు సాగాలని కోరారు..కార్యక్రమం లో డీపీఎం రాజయ్య, %ఖజాం% మధుసూదన్ తహసీల్దార్ శ్రీకాంత్, మండల వ్యవసాయాధికారి మోహన్,, ఏపీఎం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలు లేని సమాజ స్థాపన సిపిఎం లక్ష్యం

**-సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో**

చేర్యాల ప్రజాజ్యోతి :



కుల మతాలు, ధనిక పేద మూఢనమ్మకాలను పారదోలి మనుషులంతా సుఖ సంతోషాలతో శాస్త్రీయ విజ్ఞానంతో అన్ని అవకాశాలను పొందుతూ జీవించాలని కోరుకునేది సిపిఎం పార్టీ మార్క్సిస్టు సిద్ధాంతమని శాస్త్రీయ విద్యా విజ్ఞానంతో మానవులంతా ఒకటేనని అంతరాలు లేని సమసమాజ నిర్మాణ నికి తోడ్పడాలని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం రోజున గుర్జకుంట సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ సందర్భంగా గ్రామ శాఖ సీనియర్ నాయకులు కాశెట్టి ఆంజనేయులు జెండాను ఆవిష్కరించారు ఈ సభకు ముఖ్య అతిథిగా కొంగరి వెంకట మావో హాజరై మాట్లాడుతూ నేడు గ్రామాలలో కులాల పట్టింపులు, మతాల పట్టింపులు విచ్చలవిడిగా పాటిస్తూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పట్టించుకోకుండా నేటి యువత పక్కదో పడుతున్నారని ఇది మానవ మనుగడకే ప్రమాదమని గ్రామంలో నెలకొన్న పెండింగ్ లో ఉన్న ప్రజ సమస్యల పట్ల శాస్త్రీయ విజ్ఞానంతో సిపిఎం మార్క్సిస్టు భావాలను ఆచరిస్తూ అంతరాలు లేని సమసమాజ నిర్మాణానికి నాంది కావాలని నేడు మన ప్రభుత్వాలు బూర్జువా దోపిడి వ్యవస్థను సమర్థిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని కార్మికులు, కర్షకుల జీవితాలలో మార్పు కోసం సిపిఎం నిరంతరం పోరాడుతుందని సిపిఎం నిర్వహించే పోరాటాలకు గుర్జకుంట గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా శనిగరం కిష్టయ్యను గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జిగా శనిగరం శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, శేట్టె కిష్టయ్య, బొప్పెనపల్లి ఎల్లయ్య, రామయ్య, దర్శనం రమేష్దర్శనం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం బాధాకరం

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

చేర్యాల ప్రజాజ్యోతి :

పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీ ఎన్ సాయిబాబా మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 90 శాతం అంగవైకల్యం కలిగిన సాయిబాబాకు కనీసం వైద్య సదుపాయం కూడా కల్పించకుండా మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఇటీవల జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తాను ఏర్పాటు చేసిన ఆత్మీయుల సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ తనశక్తి మేరకు వ్యవస్థ మార్పుకు కృషి చేస్తానని అన్నారని గుర్తు చేశారు. సాయిబాబా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించడం అత్యంత బాధాకరమన్నారు. సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. సాయిబాబా మృతికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియజేశారు. దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సాయిబాబాకి నిజమైన నివాళి



అర్పించిన వాళ్ళమౌతామని ఆయన అన్నారు. వారి వెంట సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈరి భూమయ్య, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు గూడెపు సుదర్శన్, గజ్జల సురేందర్, మహేష్, వినయ్ రెడ్డి ఉన్నారు.

# చేర్యాలలో ఘనంగా దుర్గాదేవి నిమజ్జనాలు





**చేర్యాల ప్రజాజ్యోతి :**
తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న దుర్గమ్మ నిమజ్జనాలు ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైభవంగా అలంకరించిన వాహనాల్లో పురవీధులలో భాజా భజంత్రీల నడుమ శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేర్యాల పట్టణంలోని వార్డుల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలను ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపుగా యువకులు, మహిళలు, చిన్నారులు, నృత్య ప్రదర్శనలతో ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో శోభయాత్ర కొనసాగించారు. అనంతరం చేర్యాల పట్టణ కేంద్రంలోని కుడి చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ సిబ్బంది మరియు పోలీసు అధికారులు చర్యలు చేపట్టారు.

# ప్రొ.సాయిబాబా ది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హత్యే

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)**
పేద కుటుంబంలో జన్మించి 90 శాతం అంగవైకల్యం కలిగి తన లక్ష్య సాధన తో ప్రొఫెసర్ గా ఎదిగిన ప్రపంచ మేధావి, ప్రొఫెసర్ హక్కుల నాయకులు సాయిబాబా మృతి భారతదేశ వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, బిఎస్ బోస్,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, హైదరాబాద్ నగర కార్యదర్శి ఛాయాదేవి అన్నారు. ఈ సందర్భంగా మౌలాలిలోని సాయిబాబా సోదరుడి నివాస గృహంలో మృతదేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు భౌతిక గాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా ది సహజ మరణం కాదని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేయని నేరానికి పది సంవత్సరాలు శిక్ష విధించి మానసికంగా హింసించి, అనారోగ్యంతో ఉన్న అతనికి వేసుకోవడానికి మందులు అందించకుండా, సమయానికి ఆహారం ఇవ్వకుండా వేధించి కుట్రకు పాల్పడి హత్య చేసిందని, దీనికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయిబాబా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి రైతు కూలీ మహాసభలను ఉద్యమాలను నడిపిన గొప్ప పోరాటయోధుడు అన్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న మానవత్వం చూపని మోడీ ప్రభుత్వం ఉపా చట్టం కింద అరెస్టు చేసి జైలుకు పంపించిందని, తోటి మనిషి సహకారం లేకుండా తన పనులు సైతం తాను చేసుకోలేని వ్యక్తిని అండా సెల్లో వేసి



చిత్రహింసలు పెట్టారని, కరోనా సమయంలో కరోనా సోకితే కుటుంబ సభ్యులు పంపిన మందులను చనిపోతే తన తోటి ఖైదీలతో సహా ముగ్గురం చనిపోతామని లేకపోతే బ్రతుకుతామని చెప్పి ఒక్కడికి సరిపోయే మందులను ముగ్గురికి పంచిన గొప్ప నేటి తరం విప్లవకారుడు సాయిబాబా అన్నారు. నేరం ఒప్పుకోకపోతే చనిపోతావని జైలు అధికారులు భయపెట్టిన భయపడలేదన్నారు. చివరకు సాయిబాబా పై పెట్టిన కేసులో సరైన సాక్షాధారాలు నిరూపణ కాకపోవడంతో సుప్రీంకోర్టు కేసును కొట్టి వేసిందని వారు గుర్తు చేశారు. జైలు జీవితంలో ఏర్పడిన గాయాలు, అనారోగ్య సమస్యల వల్లే సాయిబాబా మరణించారని ఇది ముమ్మాటికి మోడీ ప్రభుత్వం హత్య అన్నారు. భౌతికంగా ప్రొఫెసర్ సాయిబాబా దూరమైన ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సాయిబాబాను ప్రజల మనసుల్లో సుస్థిరం చేస్తామని వారన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన ధరఖాస్తులన్నీ త్వరితగతిన పరిష్కరించాలి

**-ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**
**-ప్రజావాణి కి 35 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తు చేసుకున్నవారి ఆర్జీలను ఏ మాత్రం పెండింగ్ లో ఉంచకుండా వచ్చే వారం లోగా అన్ని పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35, అందులో సెర్వే ల్యాండ్ రికార్డు 4, రెవిన్యూ 17, పంచాయతీ రాజ్ 2, డి ఆర్ డి ఏ 4, మెప్మా 3, మునిసిపల్ 01, సంక్షేమ శాఖలు 2,





పోలీస్,01 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల గ్రామంలో గ్రామ సభ



**కేశంపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)**
ఎంజిఎన్ఆర్జిఎస్ లేబర్ బడ్జెట్ 2025 2026 కొరకు కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గ్రామంలో గ్రామసభ నిర్వహించారు గ్రామసభలో అందరూ లేబర్ లకు సంబంధించిన బడ్జెట్ పనులను గుర్తించుటకు గ్రామసభ నిర్వహించడమైందని రైతుల నుండి పనులు చేపట్టుటకు దరఖాస్తులు తీసుకోనీ లేబర్ బడ్జెట్ను తయారు చేయడం జరిగిందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టి గీత గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు టీఏ సందీప్ పంచాయతీ కార్యదర్శి పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాల సమస్య పరిష్కారం

**-రైతులకు పట్టాదారు పుస్తకం అందజేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి , అక్టోబర్ 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
నాలుగు సంవత్సరాలుగా ధరణి పోర్టల్ సమస్య కారణంగా పట్టాదార్ పాస్ పుస్తకం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న రైతు కుటుంబాలకు సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన కొల్ల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, బల్వంత్ రెడ్డిలు గత నాలుగు సంవత్సరాలుగా ధరణి అమల్లోకి వచ్చినప్పటి నుండి నూతన పట్టాదారు పాసుపుస్తకం రాకపోవడంతో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమే పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ధరణి పోర్టల్ సమస్య కారణంగా సమస్య పరిష్కారం కాలేదు. గత రెండు నెలల క్రితం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు రైతులు తమ సమస్యను కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి తీసుకెళ్లారు. పట్టాదారు పాసుపుస్తకాలు అందగా ఎంతో మంది రైతులు ప్రభుత్వ పథకాలకు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గంగారం గ్రామానికి చెందిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకొని సోమవారం రైతులకు తన చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. దీంతో పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు లక్ష్మారెడ్డి, కొల్ల రామిరెడ్డి ,బల్వంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తమతో పాటు తమ గ్రామ రైతుల సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కి రైతులు విజ్ఞప్తి చేశారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి శోభాయాత్ర



కోహెడ,అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)



కనకదుర్గమ్మ శోభాయాత్ర ఆదివారం కోహెడ మండలవ్యాప్తంగా.. జరిగింది. తంగళపల్లి గ్రామంలోని మహారాజ్ కాలనిలో ఘనంగా నిర్వహించారు.దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెట్టి శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తులు, మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆట పాటలతో.. శోభాయాత్ర సాగించారు. అమ్మవారి దీవెనలతో.. గ్రామ ప్రజలు బాగుండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,బాగుండాలనీ వేడుకొన్నారు.

# బైక్ పై వెళ్తూ కాలువలో పడి వ్యక్తి మృతి

నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి అక్టోబర్ 14






బైక్ పై వెళుతూ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బిజినపల్లి మండల పరిధిలోని మంగనూర్ లో చోటుచేసుకుంది.బిజినపల్లి ఎస్సై నాగ శేఖర్ తెలిపిన ప్రకారం నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఈర్ల రాము 32 బైక్ పై గౌరారం వెళు ండగా ప్రమాదవశాత్తు మంగనూరు గ్రామ శివారులో గల కే ఎల్ ఐ ప్రధాన కాల్వలో బైక్ పడిపోవడంతో గ్రామస్తులు సమాచారం ఇచ్చారని రెస్క్యూ టీం తో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వలబయటికి తీయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సందడి



-అలయ్ బలయ్ లో మాజీ ఎమ్మెల్యేపద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన దసరా అలయ్ బలయ్ లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కార్యకర్తలతో అలై బలై శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అందరిని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా అందరిని ప్రత్యేకంగా పలకరిస్తూ పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం కార్యకర్తల్లో ఎంతో సంతోషాన్ని నింపింది. అనంతరం కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అతిపెద్ద పండగ దసరా పర్వదినాన అందరికీ గుర్తొచ్చేది పాలపిట్ట, జమ్మిచెట్టు అన్నారు. అలయ్ బలయ్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ చిల పరిషత్ అధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్ భీమరి.కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మాయ. మల్లేశం మెదక్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, నాయకులు లింగ రెడ్డి,కిష్టయ్య,సాయిలు, రాజు, మెహన్, పాపయ్య, మహమ్మద్, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి,షేక్ రెడ్డి, సంజీవ రెడ్డి, మేకల సాయిలు,లింగం,, సతీష్ రావు రాజేశ్వరరావు, సాయిలు,రాజు,శివ,కిరణ్, శ్రీకాంత్ సాగర్, వినయ్, భువన్, సుభాష్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దావత్ రెస్టారెంట్ దాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి





కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 14

మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద సోమవారం దావత్ ఫ్యామిలీ రెస్టారెంట్%డ% దాబా ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ రెస్టారెంట్ దాబా నుంచి నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని వినియోగదారులకు అందించాలని అన్నారు . రెస్టారెంట్ ప్రోప్రైటర్ రవీందర్ ఉపాసన, పార్ట్నర్స్ అతిథులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, నాయకులు దుర్గా గౌడ్ చిలుముల రాజీవ్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సత్యం గౌడ్, ముత్యం రెడ్డి, నయీమ్ బిక్షపతి యువ నాయకులు పోల నవీన్ కుమార్ సందీప్ కుమార్ బెస్త అనిల్ కుమార్ ,గొల్ల రవి యాదవ్,జీవన్ గౌడ్, దన్ను, రెస్టారెంట్ ప్రొప్రైటర్స్ కుటుంబ సభ్యులు, బంధువులు ,మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ్ బలయ్ కార్యక్రమానికి తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

అల్లాదుర్గం అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం జోగిపేటలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి మండల బి ఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. దసరా ఉత్సవాలు పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏట నిర్వహించే ఆలయ్ బలయ్ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు తో పాటు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్రావు పాల్గొన్న కార్యక్రమంలో అల్లాదుర్గం మండలం మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, తో పాటు కార్యకర్తలు వందలాదిమంది తరలి వెళ్లారు..



# నా చావుకు ఎమ్మార్వో కారణం

-కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఆత్మహత్యాయత్నం

-రైతులకు న్యాయం చేయనప్పుడు మీరు ఎందుకు డ్యూటీ చేస్తారు?

-అధికారులు రైతులకు న్యాయం చేయడానికే కదా?

-మరి ఎందుకు రైతులను ఆత్మహత్యాయత్నం చేయడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారు?

**అలంపూర్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:**

జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం గుడ్డిదోడి గ్రామానికి చెందిన పరుశరామ్ అనే రైతు పొలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడంతో ఇటు విషయంపై సర్వేతో సర్వేలు చేయగా పేరు చేసినటువంటి వ్యక్తి కూడా ఆయనకు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వలేదు మరి ఐజ ఎమ్మార్వో జ్యోతి కి ఇటు విషయంపై నాకు చేయాలనే ఎమ్మార్వోని అడగగా ఎలాంటి సమాధానం చెప్పడం లేకపోవడంతో కలెక్టర్ కి ఈట్టి విషయం తెలపడం జరిగింది.కలెక్టర్ రెండు మూడుసార్లు ఎమ్మార్వో కు ఫోన్ ద్వారా రైతు న్యాయం చేయాలని తెలపడంతో నాకు ఎలాంటి న్యాయం చేయలేదు.ఏం



చేయాలని ఎమ్మార్వో ని అడిగితే నీకు న్యాయం చేయను ఎవరికన్నా చెప్పుకో అని మాట్లాడుతుంది.ఇటు విషయంపై విసుకు చెందిన రైతు 14 వ తారీకు సోమవారం రోజున కలెక్టర్ ఆఫీస్ ఎదుట ఆత్మహత్యకి పాల్పడగా అక్కడున్నటువంటి పోలీస్ వారు అడ్డుకోవడం జరిగింది. ఇటు విషయంపై కలెక్టర్ ఎమ్మార్వో మీద చర్యలు తీసుకుంటానని తెలపడం జరిగింది.

# ఘట్కేసర్ నూతన సిఐని కలిసిన చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**

ఘట్కేసర్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన పరశురాంను మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సిఐ పరుశురాం మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘ ఉంచడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి ఉంచుతమని తెలిపారు. ప్రజలు కూడా ఏదైనా ప్రమాదకరమైన సంఘటనలు జరిగితే 100 నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు అన్నివర్గాలను కలుపుకుని ప్రజల అండదండలతో పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠినచర్యలు తీసుకోవాలని, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సిఐ సైదులు సస్పెండ్ కావడంతో, పరుశురాం సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాక్రిష్ణ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,



మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్, బొంత వెంకటేష్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి శశి ధరన్, మల్లేష్ యాదవ్, రాము నాయక్, మేకల సునీల్ కుమార్, ఫయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజ్ రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలి

-యు ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి

**తాండూర్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:-**

విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యుఎస్ఎఫ్ఐ) వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి ప్రభుత్వాన్ని చేశారు. ఇదివరకు రావాల్సిన స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యుఎస్ఎఫ్ఐ) వికారాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు విడుదల చేయాల్సిన స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ నిధులను అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని గొప్పలు చెప్పిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పై ఆధారపడి డిగ్రీ కళాశాలలు నడుపుతున్నాయని గుర్తు చేశారు. దీంతో అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని



పీసులు కట్టలేక చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు. డిగ్రీ కళాశాలల యజమాన్యాలు సైతం అప్పుల ఊబిలో ఇరుక్కుపోతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ తీసి రీయంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మనిషిని మనిషిగా గుర్తించాలి కులంతో కాదు

-భారతదేశంలో నేటికీ కులం ఉన్మాదిగ పట్టిపీడిస్తుంది:కె. వి. పి. సమితి..స్కైలాబ్

**కల్హే ర్ 14 అక్టోబర్ ట ప్రజా జ్యోతి**

దేశంలో మనిషిని మనిషిగా గుర్తించకుండా కులాన్ని బట్టి మనిషిగా గుర్తిస్తున్నారని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై స్కైలాబ్



మాట్లాడుతూ.. భారత దేశ రాజ్యాంగం రాసిన మహనీయుడు డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ కు కూడా వదలని కులం పిచ్చి పట్టిపీడిస్తుందన్నారు దళితులపై జరుగుతున్న అన్యాయాలు దాడులు యధాతథంగా బహిష్కరణ హత్యా దాడులు జరుగుతున్నాయని.నేటికీ కూడా సమాజంలో కులంతో గుర్తించబడుతున్నారు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దళితులకు అందని ద్రాక్ష లాగే ఫలితాలు ఉన్నాయని నిర్మూలన కొరకు ప్రతి ఒక్క యువకుడు అంబేద్కర్ ఆశయాలను ఆయన రచించిన అంబేద్కర్ మార్గంలో నడుస్తూ కులరక్కసిని సమాజంలో లేకుండా అరికట్టే బాధ్యత అందరికీ ఉన్నదని తెలిపారు జీవించే హక్కు సమాన హక్కు ఎవరి హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా ఉండాలని. నేటికీ పిండిస్తున్న ప్రభుత్వాలు నిర్మూలించాలని తెలిపారు.

# పీఎంజే జువెల్స్ నూతన షోరూమ్ ప్రారంభం



**ముషీరాబాద్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) :**

వ్యాపార విస్తరణలో భాగంగా దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన జ్యువెలరీ బ్రాండ్ పీఎంజే జ్యువెల్స్ తమ షోరూమ్ ను విజయనగరంలో ప్రారంభించినట్లు పీఎంజే జ్యువెల్స్ అధినేత హైదర్ అలీ, డైరెక్టర్ ఆనంద్ జిలగం లు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దక్షిణ భారతం, అమెరికాలో ఉన్న పీఎంజే 39 పైచిలుకు స్టోర్లలో ఇది కొత్తదని అన్నారు. బ్రాండ్ దూకుడైన విస్తరణ ప్రణాళికలలో భాగంగా దీన్ని విజయనగరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పీఎంజే జ్యువెల్స్ విజయనగరం స్టోర్ మేనేజర్ బి.అనంత్ కుమార్, వినియోగదారులుతో కలిసి విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ కొత్త స్టోర్ని ప్రారంభించినట్లు తెలిపారు.

## వైభవంగా..కళ్యాణం



పాపన్నపేట,అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):
శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.మండల పరిధి లోని బాచారం గ్రామంలో సోమవారం పురోహితులు విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో హోమం,కళ్యాణం కన్నుల పండువగా సాగింది.ఈసందర్భంగా పూజ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.ఇందులో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రాములు,మాజీ ఎంపీపీ సొంగ పవిత్ర దుర్గయ్య,మాజీ ఎంపీటీసీ నాగమణి,మాజీ ఉపసర్పంచ్ రాము గుప్త,నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు.

## అపర్ణ సైబర్‌స్కేప్ మొట్టమొదటి దుర్గాపూజ, బతుకమ్మ నవరాత్రి వేడుకలు




శేర్లింగంపల్లి,అక్టోబర్14 (ప్రజాజ్యోతి):
అపర్ణ సైబర్‌స్కేప్ ఇటీవల దుర్గాపూజ, బతుకమ్మ మరియు నవరాత్రుల యొక్క మొట్టమొదటి గొప్ప వేడుకలను నిర్వహించింది,ఇది సంఘం యొక్క సాంస్కృతిక క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.ఈ కార్యక్రమం విభిన్న సంప్రదాయాలను ఒకచోట చేర్చింది, భారతీయ పండుగల యొక్క గొప్ప వస్త్రాన్ని ప్రదర్శిస్తూ నివాసితుల మధ్య ఐక్యత మరియు చేరికను ప్రోత్సహిస్తుంది. దేవి దుర్గను లోతైన భక్తితో పూజించారు.విస్తృతమైన ఆచారాలలో అందంగా రూపొందించిన విగ్రహాల ప్రతిష్టాపన, పుష్పాలు,సాంప్రదాయ అలంకరణలతో అలంకరించబడి ఉంటుంది. నివాసితులు ప్రార్థనలు, కీర్తనలు,నైవేద్యాలలో పాల్గొన్నారు,వారి భక్తిని వ్యక్తం చేస్తూ, బలం మరియు శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు కోరుతున్నారు.వివాహిత స్త్రీలు ఒకరిపై ఒకరు సిందూరం (వెర్మిలియన్) పూసుకుంటారు, దేవత పట్ల వారి ప్రేమ మరియు గౌరవాన్ని సూచిస్తుంది అక్టోబర్ 13,2024న నల్లగండ్ల సరస్సులో జరిగిన అపర్ణ సైబర్‌స్కేప్ కోసం దేవి దుర్గ యొక్క విసర్జన్ ఆధ్యాత్మికత,సమాజ బంధాన్ని అందంగా విలీనం చేసే ఒక శక్తివంతమైన వేడుక. ఈ వార్షిక కార్యక్రమం దుర్గాపూజ యొక్క ముగింపును సూచిస్తుంది, ఇక్కడ భక్తులు ఒక వారం ఉత్సవాల తర్వాత అమ్మవారికి వీడ్కోలు పలికారు.

## దామర్ గిద్దా లో ఘనంగా దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర





-ప్రశాంతంగా ముగిసిన దుర్గామాత నిమజ్జనోత్సవ వేడుకలు
-ఫ్రెండ్స్ అసోషియన్ కమిటీ వారికి శాంతియుతంగా జరుపాలని శాలువాతో ఘనంగా సన్మానం చేసిన సామాజిక సేవ కార్యకర్త లక్ష్మణ్

నారాయణఖేడ్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
నియోజకవర్గం నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి ధామర్ గిద్ద గ్రామంలో దుర్గాదేవి నిమజ్జనం ఫ్రెండ్స్ అసోషియన్ కమిటీ అధ్యక్షుడు యదుమలే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. దుర్గాదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని నవరాత్రులు పూజలందుకొని నిమజ్జన శోభాయాత్ర కోలాటాలు, నృత్యాలు, బ్యాండ్ బాజా భజంత్రీలు మధ్య ఊరేగింపు నిర్వహించారు . దుర్గామాత ఫ్రెండ్స్ అసోషియన్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి, బీ.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు పోలీస్ పటేల్ శ్రీధర్ రావు పటేల్, ప్రముఖ రాజకీయ నిష్ఠాతుడు మనూర్ అంజిరెడ్డి,గణపతి పటేల్ గారికి శాలువాతో ఘనంగా సన్మానం అంబేద్కర్ పూలే సేవ సమితి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణ్.. ఈ దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమంలో మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ రఫీ, డికె.శివకుమార్, తుర్పే చంద్రకాంత్,బీజేపీ పార్టీ సీనియర్ నేత బస్వరాజు, మనూర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ రావు పటేల్, తులేర్ అనిల్ కుమార్, రామ్ లక్ష్మణ్ రావు పటేల్ తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు.

## రాజన్న సహకారం తో ఎల్ ఓ సి అందజేత





-మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి )
నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆవుల రాజిరెడ్డి సహకార%శీ%తో ఇటీవల నిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ నిమిత్తం ఇంచార్జ్ మినిస్టర్ కొండ సురేఖ ద్వారా 250,000 నుంచి చికిత్స పూర్తయి కోలుకుంటున్న మల్లేశంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ పరామర్శించారు. అలాగే వెన్నుపూస నొప్పితో బాధపడుతున్న రంగంపేట గ్రామానికి చెందిన ఉషికే శంకరయ్యకు ఆవుల రాజిరెడ్డి సహకారంతో మంత్రి కోమటిరెడ్డి ద్వారా ఆసుపత్రి చికిత్స కొరకు రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ తో పాటు,రంగంపేట తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కొండ కృష్ణ ,మెదక్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆది నాగేశ్వరరావు. మాజీ వార్డ్ మెంబర్ యాదయ్య గౌడ్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య. సంగాయిపేట మాజీ సర్పంచ్ బధ్యానాయక్ సంగాయిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

కోడంగల్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :
2024 డీఎస్సీ ఫలితాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మున్సిపల్ లోని గాంధీనగర్ కు చెందిన శ్రీనివాస్, చిన్న నందిగామ కు చెందిన భీమరాజు, దౌల్తాబాద్ మండలం నందరం గ్రామానికి చెందిన సాయిలు, టేకులకోడ్ గ్రామానికి చెందిన అరుణ లకు అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రమేష్ బాబు, వెంకటయ్య, జగన్మోహన్, దస్తప్ప, వెంకటయ్య లు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాములు. అన్నారం సాయిలు. టేకుల కోడ్ నరసింహులు. కుపగిరి సాయిలు. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి







నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 14:
ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయం మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా అడ్డుకొని రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని అన్నారు.ఏ-రకం వడ్లను2320 రూపాయలు, బి-రకం వడ్లను 2300 రూపాయలకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని,సన్నరకం వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ చెల్లించాలని అన్నారు.అవినీతి అక్రమాలకు తావు లేకుండా కొనుగోలు చేయాలని మోసాలకు పాల్పడితే సహించే సహించేది లేదని హెచ్చరించారు. కొనుగోలులో ఏమైనా సమస్యలు ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార కేంద్రం అధికారులు,సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు సింగల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు గొట్టడమే కాంగ్రెస్ ఎజెండా

-అందోల్ అలయ్ బలయ్ వేడుకల సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు

అందోలు, అక్టోబరు14 (ప్రజాజ్యోతి):
కెసిఆర్ ఎజెండా పేదల కడుపు నింపడం అయితే.. పేదల కడుపు గొట్టడమే కాంగ్రెస్ ఎజెండా అని అందోలులో జరిగిన అలయ్ బలయ్ వేడుకల సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం అందోలులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో మాజీ ఎంఎల్ఏ చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన దసరా అలయ్ బలయ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం పండగ విశిష్టతను వివరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు ప్రభుత్వ పనితీరుపై స్పందిస్తూ పేదల కడుపు గొట్టడమే కాంగ్రెస్ ఎజెండా అని, రైతులకు అందాల్సిన రైతుబంధు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వానాకాలం దసరా పండగ లోపు రైతులకు అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వానాకాలం సీజన్ అయిపోవస్తున్నా రైతు బందు ఇవ్వలేదంటూ విమర్శించారు. ఆడపడుచులకు బతుకమ్మ పండగ చీరలు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం పనితీరు అన్నింటా వైఫల్యమే అంటూ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే డిసెంబరు 9న రుణమాఫీ చేస్తమన్నారు చేయలే. దేవుని మీద ఒట్టు పెట్టి వాయిదా వేసారు, పంద్రాగస్టు కల్లా రుణ మాఫీ చేస్తం అని మళ్లీ ముందుకు జరిపారు. ఇగ ఆకరికి దసరా అయిపోయినా అందరికీ రుణమాఫీ కాకపాయె. రుణ మాఫీ పూర్తి చేయనీకె మళ్లీ కొత్త గడువు చెబుతుర్రు 2024 డిసెంబరు 09 నాటికి చేస్తరంట. వాయిదాల మీద వాయిదాలు వేస్తూ వాయిదాల మీద నడుస్తున్న చేతగాని ప్రభుత్వం మీద ప్రజలకు బరోసా లేదన్నారు. రైతులకు రైతు బందు ఎప్పుడిస్తరో చెప్పరు, ఎంత ఇస్తరో చెప్పకుంట రైతుల బతుకులను ను ఆగం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ దుయ్యబట్టారు.



-కాంగ్రెస్ పాలనలో హామీలన్నీ ఆగమాగం

కెసిఆర్ కిట్టు, తులం బంగారం, రైతు రుణ మాఫీ రైతుబంధు, ఆడివిల్లలకు ఇస్తామన్న 2500, పిల్లకు ఇస్తమన్న స్కూటీలు, విద్యార్థి బరోసా కార్డు, నిరుద్యోగ యువతకు ఏడాది లోగా 2లక్షల ఉద్యోగాలు అంటూ ఊరించి మోసం చేసిర్రు. నిరుద్యోగ బృతి 4000ఎగబెట్టిరి అంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును తూర్పారబట్టారు. కార్యక్రమంలో శాసన సభా పక్ష నేత మధుసూదనాచారి, ఎంఎల్ఏ మానిక్ రావు, ఎంఎల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ్ రెడ్డి, దూదాం అధ్యక్షులు రసమయి బాలకిషన్, దేవీ ప్రసాద్, శివకుమార్, మంజుశ్రీ జైపాల్ రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపిటీసిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత మహిళపై దాడి చేసిన వ్యక్తులను రిమాండ్ కు తరలింపు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 14:
అలంపూర్ నియోజకవర్గం మనోవపాడు మండలం చిన్న పోతులపాడు దళిత మహిళ ఎస్తేరు పై గ్రామంలో 10.10.24 రోజు బజ్జీల బండి దగ్గర గొడవ పెట్టుకుని వేడి నూనె పోసి మహిళను గాయపరిచిన విషయం తెలిసినదే కానీ ఆ వ్యక్తులను చాకలి యుగంధర్ తండ్రి రామచంద్రుడు. చాకలి అరుణమ్మ భర్త రామచంద్రుడు. చాకలి సతీష్ తండ్రి రామచంద్రుడు. అను ముగ్గురు వ్యక్తులను గద్వాల డి.ఎస్.పి సత్యనారాయణ ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కొరకు అలంపూర్ కోర్టు జెఎఫ్ సీఎం కు పంపించారు. అని మానవపాడు ఎస్సై చంద్రకాంత్ సోమవారం రోజు తెలిపారు. కోర్టు మెజిస్ట్రేట్ రిమాండ్ కు పంపించారు.వీరిని మహబూబ్నగర్ జిల్లా జైలుకు తరలించినట్టు ఇట్టి విషయాన్ని డి.ఎస్.పి తెలిపారు.డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ,ఇలాంటి చర్యలకు పాల్పడిన ఎవరైనా గాని కఠినంగా శిక్ష ఉంటుంది వారిని జైలు పంపడం జరుగుతుందని.మరియు ఇలాంటి దాడులకు గురి అయినటువంటి వ్యక్తులను వదిలే ప్రసక్తే లేదని తెలపడం జరిగింది.

## ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్14:
మద్దూర్ మండల కేంద్రము లో జరుగుచున్న రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.సోమవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం లో మండల నాయకులు కలిసి సమస్యలను వివరించారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూర్, కొత్తపల్లి పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డిని కలిసిన నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



నవాబుపేట్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల నూతన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం మాజీ విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డి నూతన బి.ఆర్.ఎస్ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన వైభవ్ రెడ్డి



**చేవెళ్ల అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని బిజెపి యువ నాయకులు మల్గారి వైభవ్ రెడ్డి అయిన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జమ్మిపెట్టి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మాణిక్య రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి)**

పండుగలు ప్రజల మధ్య అనుబంధాలను పెంపొందిస్తాయని ఓరుగల్లు లెజెండ్ పురస్కార గ్రహీత, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల మహేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మాందాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా నల్ల మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం విద్య యొక్క ప్రాముఖ్యతను తెలిపే విద్య విలువలు అనే పుస్తకాలను వ్యక్తిత్వ భౌతిక మానసిక ఆధ్యాత్మిక వికాసానికి ఆలంబనగా నిలిచి రేపటి పౌరులు అనే గ్రంథాలను ప్యాకెట్ డిక్షనరీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కై వంగనిది మానై వంగదని దీని దృష్టిలో ఉంచుకొని విద్యార్థి దశలోనే మానవత్వం మంచితనం ధర్మం న్యాయం అనే అంశాలను నూరు పోస్తూ రాజ్యాంగ లోని అంశాల పట్ల వారికి కనీస అవగాహన కల్పించి దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సోలిపురం వెంకట్ రెడ్డి, పలుసం బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే









**చేవెళ్ల అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ భవాని మాత విగ్రహాన్ని పుల్కల్ ఊర్ల చెరువులో నిమజ్జనం చేయబడుతది



**-ఉదయ్ యూత్. విలేజి సభ్యులు సహకరించారు**

**ప్రజా జ్యోతి . అక్టోబర్ 14**

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పుల్కల్ గ్రామంలో నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారు అనునిత్యం అమ్మవారి సేవలో ఉంటూ తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది అవతారాల్లో భక్తులకు ఆశీర్వాదాలు ఇచ్చి తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనము ఇచ్చింది. భక్తులు మా ఊరి పాడిపంటలు పశువులు ప్రజలను అందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. నవరాత్రుల్లో మహర్నవమిగా పేర్కొనే తొమ్మిదవరోజు అమ్మవారు మహిషాసుర మర్దనిగా అవతారం దాల్చుతుంది. మహిషుడిని సంహరించిన అమ్మ ఆపదల్లో మనకు అండగా ఉంటుంది. దుష్టశిక్షణ, శిష్ట రక్షణ చేసి లోకం సుఖ శాంతులతో విలసిల్లే విధంగా కటా పాడుతుంది. ఈరోజు అమ్మను సేవిం పడంవల్ల మన ఆపదలు, భయాలు అన్నీ తొలగుతాయిసనాతని అయిన ఈ తల్లే మహాకటా ళి, త్రిపుర సుందరి, దుర్గ, గౌరి మొదలైన నామాలతో పిలువబడుతున్నది. సర్వాధిష్ఠాత్రి. శివరూపిణి. అన్నపూర్ణ, రాజరాజేశ్వరి. ధర్మం, సత్యం, పుణ్యం, యశస్సు, మంగళాలను ప్రసాదించేది. మోక్షదాయిని. ఆనంద ప్రదాయిని. శోకనాశిని. ఆర్తివినాశిని. తేజస్వరూపిణి. అమ్మవారి పరిపూర్ణ రూపాలలో పరిపూర్ణమైనది. ఈ తల్లి దుష్ట సంహారిణి. శిష్ట సంరక్షణి. మహిషాసుర, చండముండాది రాక్షసులను సంహరించిన వీరమూర్తి. కరుణ కురిపించి కటా పాడే సౌజన్యమూర్తి. కటా రుణ్యమూర్తి.రాక్షసులు దేహమే తామనుకుంటూ దేహాన్ని రక్షించుకునే ప్రయత్నంలో ఉండేవారు. అందరి దగ్గర శక్తిని గ్రహించేవారు.



దేవతలంటే అందరికీ తమ శక్తిని ధారపోసేవారు. అందుకే ఇచ్చేవారు దేవత, తీసుకునేవారు (అసురులు) రాక్షసులు అవుతున్నారు. మహిషం అజ్ఞానానికి సంకేతం. మూర?త్వానికి సంకేతం. తాను నమ్మిన సిద్ధాంతంలో మంచి, చెడుల విపక్షణ లేనివాడు మహిషాసురుడు. తన చుట్టూ అటువిం సామ్రాజ్యాన్నే పెంచుకున్నాడు. అటువిం అజ్ఞాన సామ్రాజ్యం మీద జ్ఞానం చైతన్యమనేటువిం విజ్ఞాన ఖడ్గముతో యుద్ధము చేసి వధింపటమే మహిషాసుర మర్దినీ తత్వం.జయజయహే మహిషాసుర మర్దని రమ్యక పర్దిని శైలసుతే అంటూ అమ్మవారిని ఉగ్రచైతన్య రూపిణిగా కొలవటం వల్ల మనలో ఉండేటటువిం కటా మ, క్రోధ మోహాదులు అన్నికన్నా ముఖ్యమైన జడత్వం, మూర?త్వం అన్నీ నశింపబడతాయి. ఈ దేహము ఈ లోకటా నికి వచ్చినప్పుడు లోకటా న్ని వినియోగించుకోవడం కన్నా లోకటా నికి వినియోగపడాలి. అలా వినియోగ పడేట్లుగా తయారు చేయడమే ఈ ప్రత్యేకమైన మహిషాసురమర్దినీ తత్వం. అనేక బాహువులు, అనేక ఆయుధాలతో కూడుకున్న అమ్మవారు రూపం ఉగ్రంగా ఉన్నప్పటికీ మానవ శరీరాన్ని మనసును ఆవరించుకున్నటువిం ఎన్నో రకటా ల లోపాలు తొలగడానికి ఇటువిం రూపమే అవసరమౌతుంది. భయం లేకపోతే లోకం మాట వినదు కదా. మన వెనక ఎవరో భయపెట్టేవారు ఉన్నారనుకున్నప్పుడే మనం కొంచం క్రమశిక్షణలో ఉంటా. ఆ తత్వ ఉపాసన ఈ రూపం ద్వారా జరుగుతుంది. ఉపాసకులకు ఈమె ఆనందదాయిని. బద్ధకస్తులకు భయం కలిగించేది. అజ్ఞానంమీద విజ్ఞానం, బాధల మీద విజయం పొందే తత్వమే ఈ అమ్మవారు పూజలో పరమలక్షం.ముదురు నీలం రంగు వస్త్రాలు ధరించి అమ్మ మహిషాసుర మర్దనిగా మనకు దర్శనమిస్తుంది.ఈరోజు అమ్మకు సమర్పించే నైవేద్యం పాయసాన్నం. చేసి భక్తులకు ప్రసాదంగా పెడతారు ఈ పూజా కార్యక్రమంలో అమ్మవారి మాల ధరించిన స్వాములు గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో.. పుల్కల్ ఎస్సై పాల్గొన్నారు.